
## పురుషుడు మొదటిగా సృజింపబడ్డాడు గనుక పురుషులదే ఆదిపత్యమా?

Key Term
**Hebrew Parallelism**

అలాగు కాదు! సృష్టి క్రమము ప్రకారము దేవుడు మొదటిగా పురుషుడ్ని సృష్టించాడు గనుక అతడు నాయకుడుగా వున్నాడు. సృష్టిక్రమాన్నిబట్టి నాయకత్వం ఏర్పడిందా? లేదా సృష్టి కాధాంశములో దేవునికొక ప్రత్యేక ఉద్దేశ్యము వున్నదా? సృష్టిక్రమ సిద్ధాంతములో కొన్ని కారణాలను పరిశీలిద్దాం.

"సృష్టిక్రమము" గూర్చిన చిత్రపటము.
ఈ క్రింది విషయాలలో ఏవైనా ఆదికాండము 1-2 అధ్యాయాలను గూర్చి మాట్లాడుతున్నాయా?





- **మొదటిరూపము** - పురుషుడు స్త్రీ కంటే ముందుగానే సృష్టింపబడినాడు. అయితే అతనికంటే ముందే మొక్కలు జంతువులు (దుమ్ము ధూళి) వంటివి సృష్టింపబడినవి. దీనినిబట్టి సృష్టి క్రమములో మానవుల కంటే ముందే మొక్కలు జంతువులు సృష్టింపబడినాయి గనుక వాటికి మానవులపై ఆధిపత్యం కలదా? లేదు!

- **రెండువరూపము** - సృష్టి క్రమములో రెండవరూపము ప్రకారము స్త్రీ ప్రాముఖ్యమైనదిగా కనబడుచున్నది. అలాగని ఇక్కడ స్త్రీకి ఆదిపత్యము ఇవ్వబడిందా? లేదు!

- **మూడవరూపం -** సృష్టి క్రమములో మూడవరూపము ప్రకారము పురుషులు ఉన్నతస్థాయిలో వున్నారా? దేవుడు పురుషుని తర్వాత స్త్రీని అతనికి సహాయకారిగా యిచ్చాడు. వారిద్దరూ సమాంతరముగా వున్నప్పటికి వారిలో హెచ్చుస్థాయిల విషయమై వ్యత్తాసమున్నదా? లేదు!

సృష్టి క్రమములో తలెత్తిన ప్రశ్నకు జవాబు ఏమిటి?




నదులు, చెట్లు, జంతువులు సాటియైన సహాయం కాదు
4వ రూపము - హీబ్రీ సమాంతర విద్యా విధానము

**హీబ్రూ సమాంతరత -** "మొదటిది చివరిదానితో సమానం"
హెబ్రీ సమాంతరత ఒక విషయాన్ని పలుమార్లు వక్కాణిస్తు మొదటిదానిని చివరిదానితో సమానంగా చేస్తుంది. ఆదికాండము రెండవ అధ్యాయములో దేవుని సమాంతర సృష్టి క్రమము స్త్రీ పురుషులిద్దర్ని సమానత్వంలో చూపించుచున్నది. ఇద్దరు ఆశీర్వదించబడ్డారు, ఇద్దరు బలముగా వున్నారు, ఇద్దరు పవిత్రులుగా వున్నారు, ఇద్దరు స్వారూప్యతగలవారుగా వున్నారు. సృష్టిలో వీరితో సరిపోల్చదగినది ఏదియులేదు. పురుషుని ఒంటరితనాన్ని దేవుడు స్త్రీ ద్వారా భర్తీ చేసాడు. పురుషుడు తనతో సమాను రాలుగా వున్న స్త్రీని చూచి ఆనందిస్తూ "నా మాంసములో మాంసము" "నా ఎముకలలో ఎముక" అని సంబోధించాడు.

**ముగింపు**

మొదటివాదు ఎప్పుడు నాయకులు కారు. ఆదికాండము రెండవ అధ్యాయంలోని స్త్రీ పురుషుల సృష్టి, కొండకు రెండు అంచులు సమాంతర పొడువు వలె వున్నది. ఇద్దరూ దేవని స్వరూపమందు సృష్టింప బడి ఆశీర్వాములలోను ఆజ్ఞలలోను బాధ్యతలలోను పాలిభాగస్థులుగా వున్నారు. స్త్రీ మొదటిగా పురుషుని నుండి ఉద్భవించింది. ఇప్పుడు ప్రతి పురుషుడు స్త్రీ నుండి ఉద్భవిస్తున్నారు. వాహ్, లోకాశీర్వాదము కొరకై ఎంత అద్భుతమైన దంపతులు సృష్టింపబడ్డారు! ఎవరు ముందో వారికే అధికారం నాయకత్వం అని వాక్యపరిశీలన చేయుట కంటే, శక్తివంతమైన దేవుని సమాంతర రూపకల్పననుబట్టి ఉత్సహించుట మేలు!

**నాలుగు ముఖ్యమైన ప్రశ్నలు**

1. ఈ అద్యయనం దేవుని గూర్చి మనకేం బోధించుచున్నది?
2. ఇది మానవుని గూర్చి మనకేమి తెలియచేయుచున్నది?
3. ఇందులో నేను లోబడవలసిన ఆజ్ఞ ఏది?
4. దీనిని నేను ఎవరితో పంచుకోవాలి?